7TV ఫోకస్ న్యూస్

విలేకరులు కావలెను

7TV ఫోకస్ న్యూస్

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న 7tv ఫోకస్ న్యూస్ పత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 94906 17567

ఎడిటర్ : మరే చిన్న బాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 20 శుక్రవారం , ఆగస్టు 07, 2026 , పేజీలు - 5 వెల : 2 /-



1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం

పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్టు 6 : తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ పక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ

మిగతా2లో...

సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

● నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక ● రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు ● బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం



మంచిర్యాల,ఆగస్టు 6: సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపుర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా2లో...



సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్,ఆగస్టు 6 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా2లో...

కృష్ణా నీటి వాటాలను తేల్చంది



– బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని కోరిన ఎపి

అమరావతి,ఆగస్టు 6 : కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ ఎంబీ) చైర్మన్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కృష్ణా జలాల అంశంపై చర్చించేం దుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోరారు. శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిలో ఏపీ,

మిగతా2లో...

అగ్ని-4 పరీక్ష విజయవంతం



భువనేశ్వర్,ఆగస్టు 6 : భారత్ మరో కీలక క్షిపణి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ పరీక్షా కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించినట్లు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం (ఆగస్టు 6) వెల్లడించింది ఈ ప్రయోగాన్ని స్ట్రాట్రజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో

మిగతా2లో...

విద్య వ్యాపార వస్తువుగా మారింది

- ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు
- నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు
- క్యా బోల్తీ పబ్లిక్ పేరిట...దేశ వ్యాప్త పర్యటనలు
- ప్రైజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం
- కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే



ముంబై,ఆగస్టు 6 :కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి

మిగతా2లో...



బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్టు 6 :ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల ,

మిగతా2లో...

తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

●కెసిఆర్ పట్టుదలపై నమ్మకంతో వెన్నంటి వచ్చారు

●జయంతి సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్



హైదరాబాద్,ఆగస్టు 6 : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారని, ఆయన మొహమాటం కూడా పడేది కాదని గుర్తు చేసుకున్నారు.దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయశంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో

మిగతా2లో...

ి ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

– గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



ఖమ్మం,ఆగస్టు 6 :ల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నెలకు నిర్ణీత ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పథకం ద్వారా వృద్ధులు, వితవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ. 4,016 లభిస్తోంది. అంతేకాకుండా ÷ల్గ÷లేరియా బాధితులకు కూడా ప్రతి నెలా రూ. 2,016 ఆర్థిక సాయం అందుతోంది. సమగ్ర భూ సర్వే చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్దిదారులకు డిజిటల్ మ్యాప్‌తో సహా భూమి హక్కు పత్రాలు అందజేసే బాధ్యతను

మిగతా2లో...



2లో

విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

- అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్



జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,ఆగస్టు 6 : ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్దాంతకర్తగా తెలంగాణ

మిగతా2లో...

సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

(మొదటి పేజీ తరువాయి)

నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్ధ లేకుండా, సమాంతరంగా పనిచేయండి.. ఒకరికి ఒకరు కలహించుకోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణెళి కదా..చెప్పి వస్తనన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసారూప్యత లేకపోయినా, లక్ష్యసారూప్యత ఉండాలని బలంగా వాదించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధించిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుందా..? అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలంగాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడిండా..? అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగేవాడని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఇవాళ ఆయన ఢిల్లీలో ఉన్నడు. ముఖ్యమంత్రి అయి 32 నెలలు కూడా కాలేదు.. రేపటితోనో, ఎల్లుండితోనో అవుతయి. కానీ 13 రోజులకోసారి ఢిల్లీ పోతడు.. 2,3 రోజులు అక్కడుంటడు. దేహి దేహీ అని ఈ రోజు అక్కడ యాచిస్తున్నడు. అందుకే జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నరని అన్నారు. ఎన్నటికైనా స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష. తెలంగాణ కోసం ఒక స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక ఉండాలే. ఎన్నటికైనా తెలంగాణ కోసం ఎలాంటి రాజీ లేకుండా ఎవరితో కాంప్రమైజ్ కాకుండా గొంతు విప్పితే ఒక సింహం లాగా గర్జించే విధంగా కేసీఆర్ తీరుగా గొంతు ఉండాలే.. అందుకే కాంగ్రెస్‌లో కలవొద్దు అని గట్టిగా వాదించిన నాయకుడు, మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.

బస్తీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ

బీసీలను మభ్యపెడుతున్న కాంగ్రెస్, బీజేపీ

బీసీ బిల్లుకు చట్టబద్ధత వచ్చే వరకు

పల్లె నుంచి ఢిల్లీ దాకా పోరాటం: టీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత

దిల్‌సుఖ్‌నగర్,ఆగస్టు 6 : సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ బస్తీల్లో కుస్తీ.. ఢిల్లీ గల్లీల్లో దోస్తీ చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఆధ్వర్యంలో 'సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ.. బీసీ రిజర్వేషన్లపై క్రెడిట్ కొడదామనుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా పార్లమెంట్‌లో చట్టం చేయించొచ్చని, అలా చేయకుండా బీసీలను మభ్యపెడుతున్నారని అన్నారు.

తెలంగాణలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికే పరిమితం చేయడం ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా అన్ని పార్టీల అగ్రవర్ణ నాయకులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉన్నట్టే బీసీలకు కూడా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు చట్టబద్ధత వచ్చే వరకు తెలంగాణ రక్షణ సేన పల్లె నుంచి పట్టణం దాకా, హైదరాబాద్ గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరుబాట పడుతుందని స్పష్టం చేశారు.సామాజిక తెలంగాణ కోసం రాజకీయాలకతీతంగా బీసీలకు బేషరతుగా అందరూ మద్దతు తెలపాలన్నారు. సామాజిక ఉద్యమాలకు నాంది పలికిన సాహుల్ మహారాజు, సిద్ధార్థుడు, మహాత్మ జ్యోతిబా ఫూలే, అంబేద్కర్ తదితరుల ఆశయాల సాధన కోసం టీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. అగ్ర కులాలే కాదు అణగారిన తరగతుల్లోనూ అధిక సంపన్నులు ఉన్నారని, అయితే అటువంటి వారితో ఆయా తరగతులకు కూడా న్యాయం జరగడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో కొంతమంది సంపన్ను లున్నా 90 శాతం మంది పేదరికం అనుభవిస్తున్నారని తెలిపారు. మైనారిటీలు, క్రైస్తవులకు హక్కులు, సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

విద్య వ్యాపార వస్తువుగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది.

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

- అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్టు 6 : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు.

ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది.

'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల తగ్గింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని రాహుల్ తెలిపారు. వారి సమస్యలను వినకుండా వారిపై కేసులు పెడుతు న్నారని ఆరోపించారు.

యువత గొంతును అణచివేయడమే ప్రభుత్వ విధానమని, ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, నిరసన చేస్తే కేసులు, మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి తాను ప్రయాగ్‌రాజ్‌కు రావాలని నిర్ణయిం చుకున్నప్పటి నుంచి తన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల గొంతుకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశారు.

కృష్ణా నీటి వాటాలను తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వాటాలు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. నీటి వాటాల సింగిల్ పాయింట్ అజెండాతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బోర్డు లేదా త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

అగ్ని-4 పరీక్ష విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. పరీక్ష సందర్భంగా క్షిపణికి సంబంధించిన అన్ని ఆపరేషనల్, సాంకేతిక ప్రమాణాలను విజయవంతంగా అందుకున్నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అగ్ని శ్రేణి క్షిపణులు భారత వ్యూహాత్మక రక్షణ సామర్థ్యంలో కీలకమైనవి. అగ్ని-4 సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి.

బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

గోబర్‌ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. అలాగే రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. అంతే కాకుండా.. రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేదల భరోసా కోసం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు ఎవరూ అధైర్యపడకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

కొత్త తెల్ల రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు



హైదరాబాద్,ఆగస్టు 6 : తెలంగాణలో తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.

నేషనల్ కెరీర్ సర్వీసు ఎన్ సి ఎస్ నందు జాబు డ్రైవ్



ఏలూరు 7 టివి ఫోకస్ ఆగస్టు 06జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీర్ సర్వీసు ఎన్ సి ఎస్ ఏలూరు నందు జాబు డ్రైవ్ ను పనేడు ఆగష్టు 2026 న జిల్లా ఉపాధి కార్యాలయం ఏలూరులో నిర్వహిస్తున్నామని ఇంచార్జి జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి వి.వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ జాబ్ డ్రైవ్‌లో మోండెలెజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పాల్గొంటున్నారు అని ఈ జాబు డ్రైవ్‌లో ఇంటర్ ఐ టి ఐ చదువుకున్న పురుషులు మరియు మహిళలు పాల్గున్ని టీమ్ మెంబర్ ట్రైనీ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి అని తెలియచేసారు జీతం రూ ఇరవై వేలు రూపాయలు ం ఈ ఎస్ ఐ పి ఎఫ్ ఉంటాయని తెలియచేసారు అభ్యర్థుల వయస్సు పదేమిది నుంచి ఇరవై ఒకటి లోపు ఉండాలి అని తెలియచేసారు ఫ్రెషర్స్ కూడా అర్హులని తెలిపారు అభ్యర్థులు ఫార్మల్ డ్రస్ కోడ్ లో హాజరుకావాలని అవసరమైన డాక్యుమెంట్స్ మరియు రిజ్యూమ్ తీసుకురావాలని సూచించారు రిజిస్ట్రేషన్ కోసం https://bit.ly/ncsregister-wg లో నమోదు చేసుకోవచ్చు మరిన్ని వివరాలు కొరకు 8886882032 7416118388 లేదా employment.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆ ప్రకటనలో తెలిపారు

పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా.. ఉప్పర్ పల్లి సర్పంచ్ సర్పంచ్ రవితేజ,,,



7,, న్యూస్, ఫోకస్,, 6/8/2026/ నారాయణపేట జిల్లా మక్తల్ మండలం లోని విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి చదువులో రాణించాలని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ రవితేజ అన్నారు. గురువారం మక్తల్ మండల పరిధిలోని ఉప్పర్ పల్లి ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు షూస్(బూట్లు) పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను విన్నవించగా, పాఠశాల అభివృద్ధికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని,పాఠశాల లో నెలకొన్న సమస్య లను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సురేష్, గ్రామ సెక్రెటరీ సాయినాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు నరసింహ,రేకుల కిష్టప్ప ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


సమస్యల వలయంలో మఖ్తల్ పీఎం శ్రీ పాఠశాల - ABVP


మక్తల్ పట్టణంలో కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పీఎం శ్రీ పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి - ABVP.,,,

7 టీవీ న్యూస్ ఫోగస్,,, 6/8/2026/నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పీఎం శ్రీ పాఠశాలలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిని పాఠశాలను మాత్రం సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ విషయంపై ఏబీవీపీ నాయకులు సందర్శించిన సమయంలో విద్యార్థులు మరియు పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీయగా జిల్లాలోనే అత్యధిక సమస్యలు ఈ పాఠశాలలో నెలకొన్నాయని వారి దృష్టికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ మాట్లాడుతూ పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమస్యల గురించి మెమోరండం ఇవ్వడం జరిగింది. గతంలో కూడా ఈ సమస్యల పై మండల విద్యాధికారికి మరియు ప్రిన్సిపాల్ కు సమస్యల పరిష్కారం గురించి వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పరిష్కరించకపోవడంపై ABVP నాయకులు వారిపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులను వెంటాడుతున్న ం

1. ప్రధాన సమస్యలు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలో మరియు మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు బహిరంగంగా వెళ్లడంతో కాలనీవాసులు వారిని దూషించడం కూడా జరిగింది . బాలికల విద్యార్థులకు కూడా సరిపడ మూత్రశాల లేకపోవడంతో ఎవరికి చెప్పుకోలేక సత్తా మతం అవుతున్నారు.
2. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని వెంటనే అదనపు మూత్రశాలలను నిర్మించాలని మరియు ఏదైతే ప్రహరీ గోడ కూలినప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో పందులు, కుక్కలు పాఠశాలలోకి రావడం వలన విద్యార్థులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు అలాగే రాత్రివేళ లో ఇతరులు పాఠశాలలో చొరబడి అసాంఘిక కార్యక్రమాలకు పాటుపడుతున్నారు.
3. చాలామంది పాఠశాలలలో మంచి విద్య ఉందని ఇక్కడ చేరుతున్నప్పటికీ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం మరియు అదనపు తరగతులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు చెట్ల కింద మరియు పూర్తికాని భవనాలలో బెంచీలు లేక నేలపై కూర్చొని చదువుతున్నారు. ఉన్న తరగతి గదులో కూడా బెంచీలు లైట్లు ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు.
4. అదనంగా హిందీ టీచర్ వెంటనే నియమించాలి అలాగే అన్ని సబ్జెక్టులకు బోధకులు ఉండే విధంగా చూసుకోవాలని లేనియెడల నియమించుకోవాలని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విధంగా అన్ని సమస్యల గురించి పాఠశాల ప్రిన్సిపాల్ గారికి మరియు వీఱూ గారికి మేమోరడం ఇచ్చి పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్,నవీన్,రాకేష్,ప్రణీత్,పవన్,శివ,విజయ్,నిఖిల్,సందీప్ , శ్రీరామ్,రాఘవేంద్ర, రవి,ప్రశాంత్,మూర్తి తదితరులు పాల్గొన్నారు...

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘన నివాళి





ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నేడు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఐపీఎస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఆయన సిద్ధాంతాలు, ప్రజల పట్ల ఉన్న అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ప్రభుత్వ హాస్పిటల్ లో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న అంగన్వాడి టీచర్లు డాక్టర్లు

7, టీవీ న్యూస్ ఫోకస్,, నారాయణపేట జిల్లా మక్తల్ ప్రభుత్వ హాస్పిటల్ లోని అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మల్లీశ్వరి, మమత,మానస,పోషన్ అభియాన్ BC రాజేష్,అంగన్వాడీ టీచర్లు- మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కాబోయే తల్లులు మరియు వారి



కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, తల్లిపాల వల్ల తల్లి--బిడ్డలకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న అందరూ తల్లిపాలను ప్రోత్సహిస్తూ, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

మార్గం మధ్యలో రోడ్డుపై ఆగిపోయిన ప్రైవేట్ స్కూల్ బస్సు

గంటలపాటు బస్సులోనే విద్యార్థుల నిరీక్షణ

జంగారెడ్డిగూడెం 7 టివి ఫోకస్ ఆగస్టు 6 జంగారెడ్డిగూడెం మండలం లక్ష్మవరం గ్రామ సమీపంలో విద్యార్థులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ విద్యాసంస్థ బస్సు మార్గం మధ్యలో రోడ్డుపై ఒక్కసారిగా నిలిచిపోవడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి బస్సులో ఉన్న విద్యార్థులు గంటలపాటు అదే వాహనంలోనే వేచి ఉండాల్సి వచ్చింది బస్సు డ్రైవర్ మాట్లాడుతూ రన్నింగ్ లో క్లచ్ ప్లేట్లు దెబ్బతినడంతో బస్సు నిలిచిపోయింది అని తెలిపినట్లు



స్థానికులు తెలిపారు అయితే ప్రయాణానికి ముందు వాహనాన్ని సరిగా తనిఖీ చేశారా ఫిట్‌నెస్ ప్రమాణాలు పాటించారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఈ ఘటనపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలు విద్యార్థుల భద్రత విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ప్రశ్నిస్తున్నారు చిన్నపాటి లోపమే పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల నిర్వహణపై రవాణా శాఖ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రైతులు కార్మికుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమం

పదిన ఏలూరు జంగారెడ్డిగూడెం నూజివీడులలో జైల్ భరో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల సమావేశం కమిటీ జిల్లా సమావేశం పిలుపు

ఏలూరు 7 టివి ఫోకస్ ఆగస్టు 6 క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్స్ నినాదంతో రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు కౌలు రైతుల సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఆగస్టు పదిన ఏలూరు జంగారెడ్డిగూడెం నూజివీడులలో జైల్ భరో కార్యక్రమం చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ జిల్లా సమావేశం పిలుపునిచ్చింది గురువారం ఏలూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు క్విట్ ఇండియా డే ఆగస్టు తొమ్మిదిన ఆదివారం కావడంతో ఆగస్టు పదిన జైల్ భరో నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.బాషా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాస డాంగే సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసరావు బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఇస్సాకు పి.రవి కుమార్ ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ.అప్పలరాజు మాట్లాడారు కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతోందని కార్పొరేట్ కంపెనీలో లూటీకి అవకాశం కల్పించడం అత్యంత దుర్మార్గమన్నారు అమెరికాతో భారత్ చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వలన దేశ వ్యవసాయరంగం తీవ్రంగా దెబ్బతింటుందని రైతాంగం మరింత సంక్షోభంలో కూరుకుపోతారని ఆందోళన వ్యక్తం చేశారు దేశ స్వాతంత్ర్యాన్ని సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా సామ్రాజ్యవాదులకు మోడీ ప్రభుత్వం లొంగిపోవడం ఆనాటి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తికి పూర్తి విరుద్ధమన్నారు దేశంలో రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీరి సమస్యలు పరిష్కరించాలని అందుకు అనుకూలమైన విధానాలు కావాలని డిమాండ్ చేశారు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పంటలకు మద్దతు ధరలు కల్పించి అందుకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని కోరారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలన్నారు కౌలు రైతుల రక్షణకు చట్టం తేవాలన్నారు. ఆగస్టు పదిన జరిగే జైల్ భరో కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

అగ్రహారంలో డ్రైనేజీ కష్టాలు ఇళ్లలోకి వాన మురుగునీరు చేరి ఇబంది పడుతున్న ప్రజలు

జంగారెడ్డిగూడెం 7 టివి ఫోకస్ ఆగస్టు 6 : జంగారెడ్డిగూడెం మండలం అగ్రహారం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు వానొస్తే చాలు గ్రామంలోని రహదారులు చెరువులను తలపిస్తున్నాయి వర్షపు నీరు వెళ్లేందుకు సరైన కాలువలు డ్రైనేజీలు లేక ఇళ్ల ముందు నిలిచిపోవడమే కాకుండా ఇళ్లలోకి చేరుతుండటంతో గ్రామస్తులు నరకప్రాయమైన జీవితాన్ని గడుపుతున్నారు అగ్రహారం గ్రామంలో సరైన డ్రైనేజీ సదుపాయం లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్లన్నీ జలమయమవుతున్నాయివర్షపు నీరు ప్రవహించే మార్గం లేక ఇళ్ల ముందే రోజుల తరబడి నిలిచిపోతోంది వర్షాలు ఉధృతమైనప్పుడు ఆ మురుగు నీరు వర్షపు నీరు నేరుగా ఇళ్లలోకి వచ్చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్లమీద బురద నీరు నిలవడం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నడిచి వెళ్లాలన్నా జంకుతున్నారుఇళ్ల ముందు రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయి మురుగులా మారడంతో గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది నిలిచిన నీటిలో ఈగలు దోమలు భారీగా వృద్ధి చెందుతుండటంతో గ్రామస్తులు రాత్రి పగలు తేడా



లేకుండా నానా అవస్థలు పడుతున్నారు దోమల కాటు వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ మరియు విషజ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మురుగు నీటి దుర్వాసన వల్ల ఇంట్లో ఉండలేక బయట తిరగలేక ఇబ్బంది పడుతున్నమని వాపోతున్నారు డ్రైనేజీ సమస్యపై స్థానిక పంచాయతీ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఎన్నికల సమయం



లో హామీలు ఇవ్వడమే తప్ప సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు జంగారెడ్డిగూడెం ఎంపీడీవో మరియు పంచాయతీ అధికారులు వెంటనే అగ్రహారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలి ఇళ్ల ముందు నిలిచిపోయిన వర్షపు నీటిని వెంటనే తొలగించి దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లి ఫాగింగ్ చేయించాలి శాశ్వత పరిష్కారంగా గ్రామంలో నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని అగ్రహారం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

సిపిఐ ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు,,,

7,, టీవీ న్యూస్ ఫోకస్,,6/8/2026/ నారాయణపేట జిల్లా కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న నయా పాసిస్తూ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా సంఘటితం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి టి నర్సింలు అన్నారు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తిరోగమన విధానాలతో దేశ సామాజిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు నిత్యము దిగజారుతున్నాయని వారన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రజా సమస్యలపై పాదయాత్రలు నిర్వహిస్తున్నది సెప్టెంబర్ 1 బద్దావు జరూరి హై చలో ఢిల్లీ ర్యాలీ పాదయాత్రలకు సంబంధించి మక్తల్ నెహ్రూ గంజిలో బుధవారము పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి నర్సింలు మాట్లాడుతూ స్వాతంత్రం తరువాత భారతదేశ చరిత్రలోనే అత్యంత ప్రజా వ్యతిరేక కార్పొరేట్ సామ్రాజ్యవాద అనుకూల మతతత్వ నిరంకుశ అవినీతి నీతి బాహ్యమైన పరిపాలనను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వము కొనసాగిస్తున్నదని వారన్నారు ఈ నేపథ్యంలో ధరల పెరుగుదలను అరికట్టడం ద్రవ్యోల్బణం నియంత్రణ కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కార్మిక హక్కుల పరిరక్షణ మహిళా రిజర్వేషన్ల చట్టం తక్షణమే అమలు సార్వత్రిక



ప్రభుత్వ విద్య ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల బలోపేతం దళితులు ఆదివాసీలకు సామాజిక న్యాయము సాధన లక్ష్యంగా సిపిఐ ఆధ్వర్యంలోని నారాయణపేట జిల్లాలోని ప్రతి గ్రామము పట్టణము నగరాల్లో ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు ప్రచార పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు దేశవ్యాప్తంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి బద్దావు జరూరి హై నినాదంతో సెప్టెంబర్ ఒకటవ తేదీన న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమిత సభ్యులు శివప్ప మల్లేష్ సరోజమ్మ నారాయణమ్మ మణెమ్మ నర్సింగమ్మ తదితరులు పాల్గొన్నారు

భారతీయ జనతా పార్టీ మెట్పల్ అర్బన్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డి. గిరి వర్ధన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరిగింది.



ఈ సందర్భంగా వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో మెట్పల్ అర్బన్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కావాలని, పార్టీని విజయపథంలో ముందుకు నడిపిస్తూ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమైన నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షించాము. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకురాలు ఝాన్సీ గారు, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు నాగమణి గారు, రమేష్ వేముల గారు, పులి బలరాం గారు, నల్ల జై శంకర్ గౌడ్ గారు, కీర్తి శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొని డి. గిరి వర్ధన్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. డి. గిరి వర్ధన్ రెడ్డి గారికి మరోసారి హృదయపూర్వక అభినందనలు. వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని, పార్టీ మరిన్ని విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

ప్రజా వెతిరేక విధానాల పై సిపిఐ పోరాటం

సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.



సిపిఐ ఆధ్వర్యంలో దేశ రాజధాని డిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా లో భాగంగా సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ రోజు నిజాంపేట్ సర్కిల్ వద్ద "బద్లావ్ జరూరి హై" (మార్పుకావాలి.) కేంద్ర ప్రభుత్వం అవాలంబిస్తున్న ప్రజా వెతిరేక విధానాలను నిరసనగా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ బీజేపీ ఏర్పాటు చేసి 12 సంవత్సరలు దాటినా ఇప్పటికి పేద ప్రజలు, విద్యార్థులు, రైతులు, కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. పేద ప్రజలకు వెతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మోడీ పాలనా కొనసాగుతుంది అని గుర్తుచేశారు. ప్రభుత్వ సంస్థలు అని ప్రవేటికరిస్తున్నారు కార్మికులకు వెతిరేకంగా కార్మిక చట్టాలు తెచ్చారు. రైతులకు వెతిరేకంగా రైతు చట్టాలు తెచ్చారు. ఇప్పుడు అమెరికతో పత్తి కొనుగోలు ఒప్పందం చేశారు. మరీ భారత దేశంలో పండిన పత్తి ఎక్కడ అమ్మాలో మోడీ గారు చెప్పాలి అని ప్రశ్నించారు. కనుక సెప్టెంబర్ 1వ తేదీన జంతర్ మంతర్ దగ్గర జరిగే ఛలో డిల్లీ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ప్రజల అనుకూల ప్రభుత్వాని ఏర్పాటు చేసుకునే దిశగా మనం ముందుకు పోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఏఐటీయూసీ కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, వెంకటేష్, యాకన్న, మల్లన్న, కృష్ణ, యదన్న, నర్సమ్మ, సత్తమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు

ఆదివాసీ సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం



కే.ఆర్.పురం 7 టివి ఫోకస్ ఆగస్టు 6 :కే.ఆర్.పురం ఐటీడీఏ పీవో రాములు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ సమీక్ష ఈ నెల తొమిదో వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలవరం నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహక చర్యలు ప్రారంభించారు ఇందులో భాగంగా కే.ఆర్.పురం ఐటీడీఏ పీవో రాములు నాయక్ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు పాల్గొనే ప్రజలు, ఆదివాసీ సంఘాలు మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు జీవన విధానం ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు అభిప్రాయాలను వెల్లడించారు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు వారి హక్కులు విద్య వైద్యం ఉపాధి మౌలిక వసతులు ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని సమావేశంలో చర్చించారు ఆదివాసీ ప్రాంతాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు అధికారులు సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఆదివాసీ యువతకు విద్య నైపుణ్యాభివృద్ధి ఉపాధి అవకాశాలను మరింతగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మహిళలు మరియు యువత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశంపై కూడా చర్చ జరిగింది గ్రామస్థాయి నుంచి ఆదివాసీ ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు అలాగే ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు సంప్రదాయ కళల ప్రదర్శనలు ఆదివాసీ ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు ఆదివాసీ దినోత్సవ కార్యక్రమా ల్లో అధిక సంఖ్యలో ఆదివాసీ ప్రజలు సంఘాల ప్రతినిధులు ఉద్యోగులు యువత పాల్గొనేలా సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఆదివాసీ సంఘాలు ఉద్యోగ సంఘాల నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సమావేశంలో సూచించారు ఆదివాసీ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాల ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సంఘాల నాయకులు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు ఈ సమీక్ష సమావేశంలో ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఉద్యోగ సంఘాల నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొని ఆదివాసీ దినోత్సవ కార్యక్రమా ల నిర్వహణపై తమ సూచనలు అభిప్రాయాలను తెలియజేశారు

గ్రంథాలయాల ఆధునీకరణకు ఏపీ గ్రంథాలయ యాప్ కీలకం

ఉద్యోగులతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర సమీక్ష సమావేశం



కర్నూలు, ఆగస్టు 6 (7టీవీ ఫోకస్ న్యూస్):కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఉదయం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, కార్యదర్శి కె. ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రంథాలయాల్లో "ఏపీ గ్రంథాలయ" యాప్ వినియోగం, పుస్తకాల నమోదు, సభ్యుల చేరిక, పుస్తకాల అరువు ఇవ్వడం--తీసుకోవడం తదితర సేవలను పూర్తిస్థాయిలో అమలు చేసే అంశాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సెస్సు నిధులు, జీతభత్యాల గ్రాంట్లు సకాలంలో అందేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి కూడా ఈ అంశాలను తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం సాధించేలా కృషి చేస్తానన్నారు. జిల్లాలో కొత్త గ్రంథాలయ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి మంజూరయ్యేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఏపీ గ్రంథాలయ యాప్ ద్వారా పాఠకులు ఇంటి నుంచే తమకు అవసరమైన పుస్తకాలను ఎంపిక చేసుకోవడం, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాల వివరాలను తెలుసుకోవడం, ముందుగానే రిజర్వ్ చేసుకునే సౌకర్యం కల్పించబడిందని వివరించారు. ఉద్యోగులు శ్రీధర్ గౌడ్, విజయభాస్కర్, ఎన్. బాబ్జీ యాప్ నిర్వహణ, అమలు విధానంపై ఉద్యోగులకు సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ వి. పెద్దక్క, అసిస్టెంట్ లైబ్రేరియన్ వజ్రాల గోవిందరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎన్. మగ్బుల్ బాషా, సి.వి. కృష్ణారెడ్డి, డి. మధు, ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్. బాషా, మురళి, కవిత, రాధాభాయి తదితర గ్రంథాలయ సిబ్బందితో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తిని దోచుకున్నారా...? లేక చట్టబద్ధంగా వేలం వేశారా...?

ప్రభుత్వ శాఖలు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టేస్తున్నాయా...?
దశాబ్దాల చరిత్ర కలిగిన భారీ ఇనుప ట్యాంకు అసలు ఎక్కడికి వెళ్లింది...?
ప్రజల సొమ్ము ప్రభుత్వ ఖజానాకు చేరిందా...? లేక మధ్యలోనే మాయమైందా...?

7టీవీ ఫోకస్ -- స్పెషల్ ఇన్వెస్టిగేషన్ నమస్కారం... నేను మీ దండుపాటి కోటేశ్వరరావుమీరు చూస్తోంది 7టీవీ ఫోకస్...ఈరోజు మా ప్రత్యేక కథనం... అశ్వరావుపేట మున్సిపాలిటీ కేంద్రంలో వెలుగులోకి వచ్చిన ఒక సంచలన వ్యవహారం.ప్రభుత్వ ఆస్తి అంటే అది ఏ శాఖదైనా సరే... చివరికి అది ప్రజల ఆస్తే. ప్రభుత్వానికి చెందిన ఒక ఇనుప ముక్కైనా... ఒక యంత్రం అయినా... ఒక భవనం అయినా... ఒక భారీ ట్యాంకు అయినా... దానిని ఎవరూ ఇష్టానుసారంగా విక్రయించే అధికారం లేదు.ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి... పనికిరాని ప్రభుత్వ వస్తువులను ముందుగా రికార్డుల్లో నమోదు చేయాలి... విలువ నిర్ధారించాలి... సంబంధిత అధికారుల అనుమతులు తీసుకోవాలి... అనంతరం బహిరంగ వేలం నిర్వహించి... వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలి.అయితే...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో... దాదాపు 60 నుంచి 70 సంవత్సరాల చరిత్ర కలిగిన ఒక భారీ ఇనుప నీటి ట్యాంకు ఇప్పుడు కనిపించడం లేదు.ఆ ట్యాంకు ఎక్కడికి వెళ్లింది...?ఎవరు తీసుకెళ్లారు...?ఎవరు విక్రయించారు...?ప్రభుత్వ ఖజానాకు ఒక్క రూపాయి అయినా చేరిందా...?లేక ప్రభుత్వ ఆస్తి మధ్యలోనే అదృశ్యమైందా...?ఇప్పుడు 7టీవీ ఫోకస్ ప్రత్యేక పరిశీలన...అశ్వరావుపేట మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత నీటిపారుదల శాఖకు చెందిన భవనం, దాని పరిసర భూమిని మున్సిపాలిటీకి అప్పగించినట్లు అధికారులు చెబుతున్నారు. ఆ స్థలంలో స్టేడియం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం... దాదాపు 60 నుంచి 70 సంవత్సరాల క్రితం పెదవాగు ప్రాజెక్టు ఉద్యోగుల క్వార్టర్లకు నీటి సరఫరా కోసం రెండు నుంచి రెండున్నర టన్నుల బరువున్న భారీ ఇనుప ట్యాంకును ఏర్పాటు చేశారు. దాదాపు మూడు దశాబ్దాలుగా అది వినియోగంలో లేకపోయినా ప్రభుత్వ ఆస్తిగానే అక్కడ ఉండేదని వారు చెబుతున్నారు.అయితే... 7టీవీ ఫోకస్ విచారణలో ఆ ట్యాంకు ఒక పాత ఇనుప సామాను దుకాణానికి చేరినట్లు సమాచారం లభించింది.దుకాణం యజమానిని ప్రశ్నించగా... ఒక వ్యక్తి తనకు విక్రయించినట్లు చెప్పినట్లు సమాచారం.ఇక్కడే అసలు ప్రశ్నలు మొదలవుతున్నాయి.ఆ వ్యక్తికి ఆ ట్యాంకును విక్రయించే అధికారం ఎవరు ఇచ్చారు...? ఆ ట్యాంకు అసలు ఎవరి ఆస్తి...?నీటిపారుదల శాఖ డీఈ ఏమంటున్నారు అంటే...తమ శాఖ పనిముట్లు అన్నీ తరలించామని...భూమిని మున్సిపాలిటీకి అప్పగించామని...ఆ ట్యాంకు తమ ప్రస్తుత రికార్డుల్లో లేదని...ఒకవేళ మున్సిపాలిటీ వేలం వేసి ఉంటే తమకు సమాచారం ఇవ్వలేదని...అలాగే... మూడో వ్యక్తులు అక్రమంగా తీసుకెళ్లి విక్రయించి ఉంటే కేసు పెట్టడానికి సిద్ధమని చెబుతున్నారు.మరోవైపు...మున్సిపాలిటీ కమిషనర్ మాత్రం...మున్సిపాలిటీ ఎలాంటి వేలంపాట నిర్వహించలేదని స్పష్టం చేస్తున్నారు.భూమితో పాటు పాత భవనాన్ని మాత్రమే స్వాధీనం చేసుకున్నామని చెబుతున్నారు.విశ్లేషణఇప్పుడు ఒకసారి ఆలోచించండి...నీటిపారుదల శాఖ..."మేము అమ్మలేదు..."మున్సిపాలిటీ..."మేము వేలం వేయలేదు..."అయితే...భారీ ఇనుప ట్యాంకు పాత ఇనుప దుకాణానికి ఎలా చేరింది...? ప్రభుత్వ రికార్డుల్లో ఉందా...?హస్తాంతరణ పత్రాల్లో నమోదైందా...?స్టాక్ రిజిస్టర్‌లో ఉందా...?విలువ నిర్ధారణ జరిగిందా...?బహిరంగ వేలం నిర్వహించారా...?వచ్చిన డబ్బు ప్రభుత్వ ఖజానాలో జమ అయిందా...?లేక ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా జరిగిందా...?ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది సంబంధిత శాఖలే. ప్రభుత్వ ఆస్తి విలువ ఎంత అన్నది కాదు...అది ప్రజల సొమ్ము కావడమే అసలు విషయం. అందుకే ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్, మున్సిపల్ పరిపాలన శాఖ, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి...అసలు ఆస్తి ఎవరిది...?విక్రయం చట్టబద్ధంగా జరిగిందా...?ప్రభుత్వానికి ఆదాయ నష్టం జరిగిందా...? ఏవైనా అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులు ఎవరైనా సరే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నది స్థానికుల ప్రధాన డిమాండ్. 7టీవీ ఫోకస్... ఖమ్మం భద్రాద్రి జిల్లా

ప్రభుత్వ ఇనుప ట్యాంకు మాయం..?

- ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తే..
- వేలం లేకుండా ప్రభుత్వ సొమ్ము చేతులు మారుతుందా..?
- ఇనుప ట్యాంకు మాయంపై అశ్వారావుపేటలో సంచలనం
- మున్సిపాలిటీదా..? నీటిపారుదల శాఖదా..? లేక మూడో వ్యక్తుల చేతికి వెళ్లిందా..?









7టీవీ ఫోకస్, ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రతి భవనం, ప్రతి పనిముట్టు, ప్రతి యంత్రం, ప్రతి ఇనుప సామాను చివరికి ప్రజల సొమ్మే. అవి పనికిరాని స్థితికి చేరినా వాటిని ఎవరూ వ్యక్తిగతంగా విక్రయించే అధికారం ఉండదు. సంబంధిత శాఖ రికార్డుల్లో నమోదు చేసి, విలువ నిర్ధారించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించి, వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం తప్పనిసరి. ఇదే ప్రభుత్వ ఆస్తుల నిర్వహణలో అనుసరించాల్సిన సాధారణ పరిపాలనా విధానం.

అయితే అశ్వారావుపేట మున్సిపాలిటీ కేంద్రంలో దాదాపు 60 నుంచి 70 సంవత్సరాల చరిత్ర కలిగిన భారీ ఇనుప నీటి ట్యాంకు ఎలాంటి బహిరంగ వేలం లేకుండానే పాత ఇనుప సామాను దుకాణానికి చేరిందనే సమాచారం వెలుగులోకి రావడం ఇప్పుడు పలు అనుమానాలకు దారితీస్తోంది.

అశ్వారావుపేట మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం నీటిపారుదల శాఖకు చెందిన భవనం, దాని పరిసర భూమిని మున్సిపాలిటీకి అప్పగించినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఆ స్థలంలో క్రీడా మైదానం (స్టేడియం) ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీ నిర్ణయించినట్లు సమాచారం.

ఈ క్రమంలో అక్కడ ఉన్న పాత భవనాన్ని మున్సిపాలిటీ తొలగించినట్లు ఇరిగేషన్ డియి తెలిపారు. అయితే అదే ప్రాంగణంలో దశాబ్దాలుగా ఉన్న భారీ ఇనుప నీటి ట్యాంకు పరిస్థితి ఏమిటి? అది ప్రభుత్వ రికార్డుల్లో ఉందా? బదిలీ అయిందా? లేక అధికారిక లెక్కలకే దూరమైందా? అనే ప్రశ్నలు ఇప్పుడు ముందుకు వస్తున్నాయి.ఈ అంశంపై 7టీవీ ఫోకస్ బృందం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగా, పాత ఇనుప సామాను దుకాణం యజమాని ఆ ట్యాంకును మున్సిపాలిటీకి చెందిన ఒక ప్రజాప్రతినిధికి సంబంధించిన వ్యక్తి రూ.30 వేలకుపైగా విక్రయించినట్లు తెలిపినట్లు సమాచారం లభించింది.

ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ డీఈని వివరణ కోరగా, శాఖకు సంబంధించిన పనిముట్లు అన్నింటినీ తరలించామని, భూమిని మున్సిపాలిటీకి అప్పగించామని, ఆ ట్యాంకు తమ ప్రస్తుత రికార్డుల్లో లేదని తెలిపారు. ఒకవేళ మున్సిపాలిటీ వేలం వేసి ఉంటే తమకు సమాచారం ఇవ్వలేదని, అలాంటి సమాచారం తమ శాఖ వద్ద లేదని చెప్పారు. అదే సమయంలో మూడో వ్యక్తులు అక్రమంగా ప్రభుత్వ ఆస్తిని తరలించి విక్రయించి ఉంటే కేసు నమోదు చేయడానికి సిద్ధమని కూడా వెల్లడించారు.మరోవైపు మున్సిపాలిటీ కమిషనర్‌ను వివరణ కోరగా, మున్సిపాలిటీ ఎలాంటి వేలంపాట నిర్వహించలేదని స్పష్టం చేశారు. భూమితో పాటు ఉన్న పాత భవనాన్ని మాత్రమే తొలగించినట్లు తెలిపారు.ఇక్కడే అసలు ప్రశ్నలు మొదలవుతున్నాయి. మున్సిపాలిటీ వేలం వేయలేదని చెబుతోంది. నీటిపారుదల శాఖ కూడా తాము విక్రయించలేదని చెబుతోంది.

దశాబ్దాల కాలం నాటి ఇనుప ట్యాంకు పాత ఇనుప సామాను దుకాణానికి ఎలా చేరింది అయితే దాదాపు రెండు నుంచి రెండున్నర టన్నుల బరువు ఉండే భారీ ఇనుప ట్యాంకు పాత ఇనుప సామాను దుకాణానికి ఎలా చేరింది? దాన్ని ఎవరు తరలించారు? ఎవరు విక్రయించారు? ఆ విక్రయం ద్వారా వచ్చిన డబ్బు ప్రభుత్వ ఖజానాలో జమ అయిందా? లేక మరెవరైనా స్వాధీనం చేసుకున్నారా? అనే ప్రశ్నలకు సమాధానం ఇప్పటికీ లేదు.ప్రభుత్వ శాఖల పనికిరాని వస్తువులను విక్రయించాలంటే సాధారణంగా సంబంధిత శాఖ రికార్డుల్లో నమోదు చేసి, పనికిరానివిగా ప్రకటించి, విలువ నిర్ధారించి, అధికారిక అనుమతులతో బహిరంగ వేలం నిర్వహించి, వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియకు సంబంధించిన రికార్డులు కూడా నిర్వహించడం తప్పనిసరి.స్థానికుల కథనం ప్రకారం ఈ భారీ ఇనుప ట్యాంకు గతంలో పెదవాగు ప్రాజెక్టు ఉద్యోగుల క్వార్టర్లకు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేయబడింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఉపయోగంలో లేకపోయినా అది ప్రభుత్వ ఆస్తిగానే అక్కడ ఉండేదని వారు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో అసలు ఆస్తి ఎవరిది? బదిలీ సమయంలో ఆస్తుల జాబితాలో ఈ ట్యాంకు ఉందా? స్టాక్ రిజిస్టర్‌లో నమోదైందా? హస్తాంతరణ పత్రాల్లో పొందుపరిచారా? ఒకవేళ అధికారికంగా విక్రయించి ఉంటే వేలంపాట రికార్డులు ఎక్కడ ఉన్నాయి? వేలం జరగకపోతే ప్రభుత్వ ఆస్తి మూడో వ్యక్తుల చేతికి ఎలా చేరింది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇది కేవలం ఒక పాత ఇనుప ట్యాంకు కథ కాదు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ప్రజా ధన భద్రత, పరిపాలనా పారదర్శకతకు సంబంధించిన అంశం.

ఇక ఉన్నత స్థాయి అధికారులు రంగంలోకి దిగాల్సిందే..

జిల్లా కలెక్టర్, విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్, మున్సిపల్ పరిపాలన శాఖ, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి అసలు వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఒకవేళ ఎవరైనా ప్రభుత్వ ఆస్తిని నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినట్లు తేలితే, వారు అధికారులు అయినా, ప్రజాప్రతినిధులకు సంబంధించిన వ్యక్తులు అయినా, మూడో వ్యక్తులు అయినా చట్టం ముందు సమానంగా బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆగస్టు 15 నుంచి తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



హైదరాబాద్ :రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. త్వరలో కొత్త తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.కార్డులు ఎప్పుడు ఇస్తారు? : ఆగస్టు 15 నుంచి కొత్త తెల్లరేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అర్హులైన పేదలకు 1.05 కోట్ల కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నా రు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ఉత్తమ్ వివరించారు.1.05 కోట్ల కార్డుల పంపిణీ : రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో 1.05 కోట్ల కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని ఉత్తమ్ వెల్లడించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు. సంగారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో పంపిణీ కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ చేస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి నిలుస్తుంది : పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పాలనలో ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఆ పాఠశాలకు నూతన సొబగులు



ఖమ్మం జిల్లా, ఆగస్టు 6 : ఖమ్మం జిల్లాలోని గోపాలపురం పాఠశాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా నిలబడ్డారు. ఆ పాఠశాల గదుల నిర్మాణానికి రూ. 25 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఖమ్మం కలెక్టర్ దివాకర్ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయిని ఇందిరతో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడారు. శిథిల భవనాల స్థానంలో కొత్త తరగతి గదులు నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయినిని అధికారులు అభినందించారు. సీఎం ఆదేశాలతో వెంటనే నిధుల విడుదల చేశారు. ఈ నిధులతో గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పథంలో కొనసాగనుంది.

బోనాల వేడుకల్లో మహిళలకు వేధింపులు.. 678 మందిని గుర్తించిన షీటీమ్స్



హైదరాబాద్, ఆగస్టు 6: బోనాల ఉత్సవాల సందర్భంగా మహిళల భద్రత కోసం షీటీమ్స్ ప్రత్యేక నిఘా చేపట్టాయి. ఉత్సవాల్లో భాగంగా దేవాలయాల వద్ద మహిళలను కొందరు వ్యక్తులు వేధింపులకు గురిచేశారు. మహిళల ఫిర్యాదు ఆధారంగా షీటీమ్స్ రంగంలోకి దిగారు. మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, వేధింపులకు గురిచేసిన 678 మంది ఈవ్‌టీజర్లను గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో ఆధారాలతో నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆకతాయిలను కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం పలువురికి శిక్షలు విధించింది.25 మందికి జైలు శిక్షతోపాటు జరిమానాలను కోర్టు విధించింది. అలాగే 11 మందికి 3 రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,050 జరిమానా విధించింది. మరో 26 మందికి రూ.1,050 చొప్పున జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మహిళల భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

ఒక్కరోజే ఐదు మిల్లుల్లో రూ.106 కోట్ల అవకతవకలు గుర్తింపు



హైదరాబాద్ :రాష్ట్రంలో రైస్ మిల్లర్ల అక్రమాలు రూ.600 కోట్లు దాటాయి. ఒక్కరోజే ఐదు మిల్లుల్లో రూ.106 కోట్ల అవకతవకలు విజిలెన్స్ సోదాల్లో బయటపడ్డాయి. సీఎంఆర్ కింద ప్రభుత్వం ఇచ్చిన ధాన్యానికి తిరిగి బియ్యం ఇవ్వాల్సిన మిల్లర్లలో కొందరు సరకును అమ్మేసి స్థిరాస్తి, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెడు తున్నట్లు తేలింది. సోదాలతో హడలి పోతున్న మిల్లర్లు ఆపాలంటూ స్థానిక నేతల ద్వారా ఉన్న తాధికారులకు ఫోన్లు చేయిస్తున్నట్లు తెలుస్తో ంది.విజిలెన్స్ సోదాలతో వెలుగులోకి వస్తున్న అక్రమాలు : రాష్ట్రవ్యాప్తంగా రైస్ మిల్లుల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్న కొద్దీ అక్రమాలు బయటఎ డుతున్నాయి. జులై 20న మొదలైన తనిఖీలు, మధ్యలో రెండు రోజులు మినహా దాదాపు పక్షం రోజులుగా ఏకధాటిగా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు బయటపడిన ధాన్యం అక్రమాల విలువ రూ.600 కోట్లు దాటినట్లు సమాచారం. ఇందులో ఒక్క మంగళవారం రోజే ఐదు రైస్ మిల్లుల్లో ఏకంగా రూ.106 కోట్ల అక్రమాల్ని గుర్తించారు. విజిలెన్స్ అధికారులు రోజుకు ఐదారు జిల్లాల్లోని మిల్లులపై దృష్టి సారిస్తున్నారు.కస్టమ్ మిల్లింగ్ రైస్ కింద ప్రభుత్వం ఇచ్చిన ధాన్యానికి తిరిగి బియ్యం ఇవ్వాల్సిన మిల్లర్లలో కొందరు సరకును అమ్మేసి స్థిరాస్తి, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ అక్రమ దందా చాలా ఏళు ్లగా కొనసాగుతోంది. విజిలెన్స్ తనిఖీలతో రైస్ మిల్లర్లు బెంబేలెత్తుతున్నారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా విజిలెన్స్ ఉన్నతాధి కారులకు, ప్రభుత్వంలోని ఉన్నతాధికారులకు ఫోన్లు చేయిస్తూ సోదాలు ఆపాలంటూ ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది.రూ.కోట్ల విలువైన ధాన్యం దారి మళ్లింపు : జగిత్యాల జిల్లా మొగిలిపేటలో ఏఆర్ఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో రూ.45 కోట్ల విలువైన 18,613 టన్నుల ధాన్యం కనిపించలేదని విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు సమాచారం. సూర్యాపేటలోని శ్రీనివాస సాయి రైస్ ఇండస్ట్రీస్‌లో రూ.50 కోట్ల విలువైన సుమారు 22 వేల టన్నుల ధాన్యం దారి మళ్లించినట్లు తెలిసింది. ములుగులోని అమ్మ ట్రేడర్స్‌లో రూ.3.5 కోట్ల విలువైన 1561 టన్నుల ధాన్యం, నల్గొండ జిల్లా చిట్యాలలోని వైష్ణవి ఇండస్ట్రీస్‌లో రూ.4.5 కోట్ల విలువైన సుమారు 1,500 టన్నుల ధాన్యం, మెదక్ జిల్లా రుద్రారంలోని శ్రీరామరాజు అగ్రో ఇండస్ట్రీస్‌లో రూ.3 కోట్ల విలువైన 1,200 టన్నుల ధాన్యం మళ్లినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.

పొలాలకు పచ్చందాలు - తెలంగాణలో పుంజుకున్న వరి సాగు



హైదరాబాద్, ఆగస్టు 6:
తెలంగాణలో వర్షాకాలంలో ప్రధాన పంట అయిన వరి సాగు క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుత వానకాల సీజన్‌లో ఈ పంట సాగు విస్తీర్ణం భారీగా పెరుగుతోంది. వ్యవసాయ శాఖ ప్రారంభంలో కరవు పరిస్థితుల అంచనాలతో సాగు తగ్గుతుందని భావించినప్పటికీ, ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రైతులు పెద్ద ఎత్తున వరి నాట్లు వేస్తున్నారు. బుధవారం నాట ికి వరి సాగు 44.47 శాతానికి చేరుకుంది. గత ఏడాది ఇదే సమయానికి సాగు విస్తీర్ణం 29,22,348 ఎకరాలు ఉండగా, ప్రస్తుతం అది 29,32,884 ఎకరాలకు పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది.అదే సమయం లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంటల మొత్తం సాగు విస్తీర్ణం 70.15 శాతానికి చేరింది. జూన్, జులై నెలల్లో వర్షపాతం లోపం ఉన్నప్పటికీ, ఈ నెలలో వర్షపాతం సగటు కంటే కొంచెం ఎక్కువగా నమోదైంది. అయితే తొమ్మిది జిల్లాలు, 230 మండలాల్లో ఇంకా వర్షపాతం లోపం కొనసాగుతోంది. ఈ పరిస్థితిపై వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.పంటల పరిస్థితి ఇలా : మొత్తం సీజనల్ లక్ష్యం 1,32,38,446 ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 92,86,726 ఎకరాల్లో పంటలు వేశారు. సాధారణ విస్తీర్ణం 65,95,645 ఎక రాలు కాగా, వరి 29,32,884 ఎకరాల్లో సాగు చేశారు. అలాగే పప్పు ధాన్యాలు 5,64,288 ఎకరాల్లో, నూనె గింజలు 3,74,363 ఎకరాల్లో, చిరు ధాన్యాలు 5,27,080 ఎకరాల్లో సాగు పూర్తయ్యింది. ఇటీవలి వర్షాలు రాష్ట్రంలోని రైతులకు 'ఎల్?నినో' ప్రభావం నుంచి కొంత ఉపశమనాన్ని కలిగించాయని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ విశ్వవిద్యాలయం పేర్కొంది. పంటల పరిస్థితిపై విశ్వవిద్యాలయం బుధవారం ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి : జూన్‌లో సాధారణ వర్షపాతం 130.30 మి.మీ కాగా, 115 మి.మీ నమోదైంది. జులైలో సాధారణ వర్షపాతం 227.40 మి.మీ కాగా, 222.90 మి.మీ నమోదైంది. ఈ నెలలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 38.4 మి.మీ కాగా, 39.1 మి.మీ వర్షపాతం నమోదైంది. జన గామ, హనుమకొండ, వరంగల్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, మహబూబాబా ద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రంగారెడ్డి, మెద క్, కామారెడ్డిలలో అధిక వర్షపాతం నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.ప్రాజెక్టులు నిండటంతో రైతుల్లో ఆశలు : రుతుపవనాలు పుంజుకుని వర్షాలు పడటంతో మొన్నటివరకు వెలవెలబోయిన ప్రాజెక్టులు ప్రస్తుతం జలకళను సంతరించుకుం న్నాయి. ఎల్‌నినో ప్రభావంతో సాగుపై దిగులు చెందిన రైతన్నలు, ప్రస్తుతం పొలం పనులు వేగవంతం చేస్తున్నారు. కృష్ణా, గోదావరి నదులపై ఉన్న జలాశయాల్లో నీటి నిల్వలు 40 శాతాన్ని దాటాయి. 87 జలాశయాల్లో పూర్తి సామర్థ్యమైన 1059 టీఎంసీలకు గానూ, ప్రస్తుతం 40.89 శాతం మేర 433.15 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి బేసిన్ 142 టీఎంసీలు, కృష్ణా బేసిన్ జలాశయాల్లో 290 టీఎంసీలకు పైగా నీరు ఉంది.

ప్రజల గడపకే పాలన... ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి విశేష స్పందన



తుగ్గలి, ఆగస్టు 6 (7టీవీ ఫోకస్ న్యూస్):తుగ్గలి మండల పరిధిలోని రామలింగయ పల్లి గ్రామంలోప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మాజీ జిల్లా చైర్మన్ బత్తిన వెంకట్రాముడు తెలిపారు. గురువారం తుగ్గలి మండలంలోని రామలింగాయపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందని అర్హుల వివరాలను సేకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.ప్రజల గడప వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి చేరవేయడం, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు చేరేలా చూడడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటపతి, వెంకటస్వామి, దేవేంద్ర, అప్పా వేణు, ఎద్దులదొడ్డి శ్రీనివాసులు, చక్రపాణి, మద్దికెర రాము, చిన్న గుండమయ్య, నాగేష్, కోటి, రాజేంద్ర గౌడ్, కోటేశ్వర గౌడ్, చంద్రశేఖర్, అక్బర్, జానకి రామిరెడ్డి, రంగస్వామితో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నకిలీ ఫైర్ ఎన్ఓసీల అంశం.. మరో 176 కాలేజీలపై విచారణ



హైదరాబాద్, ఆగస్టు 6: ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్ఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఫైర్ ఎన్ఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎన్ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర్ ఎన్ఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎన్ఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ఎన్ఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యూనివర్సిటీకి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్ఓసీల కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సింగరేణి చరిత్రలో మరో మైలురాయి – నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్



ఒడిశా:తెలంగాణ రాష్ట్ర ఇంధన అవసరాలు తీర్చే దిశగా సింగరేణి చరిత్రలో అత్యంత అద్భు తమైన, చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ ప్రజా ప్రభుత్వం రా కతో, పాలకుల చిత్తశుద్ధితో కార్యరూపం దాల్చి ందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు డిప్యూటీ సిఎం శుభాకాంక్షలు తెలియజేశారు.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు తరలింపు : తెలంగాణ రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చడమే లక్ష్యంగా, ఒడిశా నుంచి తెలంగాణలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి తొలి బొగ్గు రైలు ఇవాళ విజయవంతంగా చేరుకుంది. 1,131 కిలోమీటర్ల ప్రయాణంతో సింగరేణికి తొలి రేకు చేరుకుంది. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గని నుంచి తెలంగాణలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు తరలింపు ఒక చారిత్రక అవసరం. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో కీలకమైన ఈ థర్మల్ కేంద్రానికి నాణ్యమైన బొగ్గును అందించేందుకు తొలి రైలు రేకు ఏకం గా 1,131 కిలోమీటర్లు ప్రయాణించి 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 (+-10) గ్రేడ్ బొగ్గు తెలంగాణ గడ్డపైకి చేరు కుంది.మల్లు భట్టి విక్రమార్క కృషి కీలకం : నైనీ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావడం వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి కీలకంగా మారాయని సింగరేణి యాజమాన్యం పేర్కొంది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ప్రజా ప్రభుత్వం ఈ విజయాన్ని సొంతం చేసుకుందని సింగరేణి ప్రకటించింది. అనుమతుల సాధన కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయం గా రెండు సార్లు ఒడిశా పర్యటనకు వెళ్లారు. 2024 జులైలో తొలిసారిగా ఒడిశా వెళ్లిన ఆయన అక్కడి ముఖ్యమంత్రి, ఉన్నతాధికారు లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో సాను కూల వాతావరణంలో చర్చలు జరిపి, ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించారు. అడ్డంకులన్నీ తొలగిపోవడంతో 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా ప్రారంభించారు.ఏడాదికి కోటి టన్నులు : భట్టి విక్రమార్క చొరవతో ఇవాళ నైనీ నుంచి తొలి బొగ్గు రేకు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరుకుని రాష్ట్ర ఇంధన రంగానికి కొత్త కళను తీసుకొచ్చింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్‌ను కేటాయిం చింది. ఈ గని రాష్ట్ర విద్యుత్ రంగానికి రాబోయే దశాబ్దాల పాటు వెన్నెముకగా నిలవనుంది. ఈ గని 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యం కలిగి ఉంది. ఏడాదికి కోటి టన్నులు (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో ఈ గని 36 సంవత్సరాలు జీవితకాలం ఉంటుంది.' సింగరేణి తన ఉత్పత్తిని పెంచుకోవడమే కాకుం డా అనేక రకాల కొత్త బ్లాకులను తెచ్చుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద మైనింగ్స్?గా ఎదగాలని ప్రభుత్వం ఆశిస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి తొలి బొగ్గు రైలు ఇవాళ విజయవంతంగా చేరు కుంది. సింగరేణి కార్మికులకు, యాజ మాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను"

Edited,Printed,Published and Owend by Mare Chinababu ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001.
Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana.